ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 303 బుధవారం 30-10-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## బూతుపురాణంలో కేసీఆర్ కుటుంబం దిట్ట

- తండ్రి బాటలోనే నడుస్తున్న కెటిఆర్
- దీపావళికి పూజలు చేయాలి...దావత్‌లు చేస్తారా
- మూసీ పునరుద్ధరణకు వ్యతిరేకం కాదు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్



**విశాఖపట్నం,అక్టోబర్ 29:** కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు కేటీఆర్ నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.వారిది బూతుపురాణం కుటుంబమని.. ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను. కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు.

# 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

- జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం దిశానిర్దేశం
- ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష



**తొలి సమయం హైదరాబాద్,**
భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో నవంబర్ 6 వ తేదీ నుండి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో అన్నింటినీ చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మంగళవారం సచివాలయం కేంద్రంగా జరిగిన అన్ని జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర మంత్రులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ దామోదర్ రాజనర్సింహ, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి డి.అనసూయ (సీతక్క), శ్రీ జూపల్లి కృష్ణారావు, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ , సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని, ఆ లక్ష్యం మేరకు రాష్ట్రంలో వివిధ జాతుల సామాజిక, ఆర్థిక, ఆదాయ విద్యా, రాజకీయ స్థితిగతులను తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే మనం మన సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగల మని ఆయన అన్నారు. రాష్ట్రంలో సామాజిక సర్వే ఈ ఉదాత్తమైన లక్ష్యాన్ని సాకారం చేసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లుగా మీ అందరికీ ప్రాధాన్యత ఉన్నదని, తమతమ జిల్లాలో లక్షలాది మంది ప్రజానీకానికి న్యాయం చేసేందుకు మీ సేవలు ఒక ప్రాతిపదికగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్లు సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్లు ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించించడం, ప్రతి ఎన్యుమరేటర్‌కు ఎన్యుమరేషన్ బ్లాక్ మ్యాప్, గృహ సర్వే షెడ్యూల్, ఎన్యూమరేటర్స్ మాన్యువల్ అందే విధంగా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్యుమరేటర్లకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని, వారికి కేటాయించిన సర్వే షెడ్యూల్‌లో చేర్చబడిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు వారికి శిక్షణ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎన్యూమరేటర్లు ముందుగా ఇంటి జాబితాను పూర్తి చేసి, పాఠశాల వేళల తర్వాత ప్రతిరోజూ 5-7 ఇళ్లను సందర్శించడం ద్వారా ఇంటి షెడ్యూల్‌ను ప్రారంభించాలని, సర్వేలో నిర్వహణను పటిష్టంగా చేపట్టి నాణ్యమైన అవుట్‌పుట్ పొందడానికి అవసరమైన సమయాన్ని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సర్వే ను నిర్వహించడంలో క్షేత్ర స్థాయిలో గ్రామాలు, పట్టణాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సర్వే నిర్వహణపై ప్రతి రోజు పర్యవేక్షక సిబ్బందితో సమీక్ష నిర్వహించాలని అన్నారు. సర్వే గురించి టామ్ టామ్ బీట్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రకటించాలని అన్నారు. సామాజిక కుల గణనను ప్రచారం చేయడానికి మీడియాను సమర్థవంతంగా ఉపయోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## రాజస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

### 12మంది మృతి... 40మందికి పైగా క్షతగాత్రులు

**జయపుర,అక్టోబర్29:** రాజస్థాన్ లోని సీకర్ జిల్లాలో మంగళవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 12 మంది మృతి చెందగా, 40 మందికి పైగా గాయపడ్డారు. సాలాసర్ నుంచి వస్తున్న ప్రైవేటు బస్సు లక్షణ్‌గఢ్‌కు దాటిన తర్వాత ఒక కల్వర్ట్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగ్రాతులను లక్ష్మణ్ గఢ్‌లోని ఆసుపత్రిలో చేర్చగా పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. సాలాసర్ నుంచి వస్తున్న బస్సు మధ్యాహ్నా లక్ష్మణ్‌గఢ్ వద్ద అదుపుతప్పి ఒక కల్వర్ట్‌ను ఢీకొన్నట్టు జిల్లా ఎస్పీ భువన్ భూషణ్ తెలిపారు. 12 మంది ప్రాణాలు కోల్పోగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారని, వారిని లక్ష్మణ్‌గఢ్, సీకర్ ఆసుపత్రుల్లో చేర్చామని చెప్పారు. కాగా, ఏడుగురు ప్రయాణికులు లక్ష్మణ్‌గఢ్‌లో మృతిచెందినట్టు ఎస్‌కే ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మొత్తం 27 మంది పేషెంట్లు తమ ఆసుపత్రికి వచ్చారని, ఇద్దరు మార్గమధ్యంలోనే మృతిచెందగా, చికిత్స అందిస్తుండగా మరో ముగ్గురు ప్రాణాలు కోల్పాయారని తెలిపారు. ఏడుగురు పేషెంట్లను తదుపరి చికిత్స కోసం జైపూర్‌కు పంపుతున్నామని, ప్రస్తుతం 22 నుంచి 23 మంది తమ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారని వివరించారు.

## యువత తలచుకుంటే అద్భుతాలు

### రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి

**తొలి సమయం హైదరాబాద్,**
యువతతో ఎన్నో అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని, మరో 25 ఏళ్ల పాటు మనకు అమృత కాలమని తెలియజేశారు. వివిధ దేశాలలో యువత జనాభా తగ్గుతోందని, మన వద్ద పుష్కలంగా ఉన్నారని కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం
- అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**తొలి సమయం, వనపర్తి,అక్టోబర్29:**
నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు.



## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

### పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ
### ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం




**న్యూఢిల్లీ,అక్టోబర్29:** దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభిం చారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణు లు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధుల కు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతు న్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపో తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు.

## రేవంత్ ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండాలి

- తప్పడు కేసులతో బెదిరింపులు తప్పడం లేదు - పార్టీ శ్రేణులకు కెటిఆర్ హెచ్చరిక

**తొలి సమయం హైదరాబాద్,** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ వైఫల్యాలను, అవినీతిని ఎండగడుతున్నందుకు బీఆర్ఎస్ పార్టీ మీద వాళ్లు అసహనంతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపడంలో మద్దతు పలికిన బీఆర్ఎస్ నాయకులు, సోషల్‌మీడియా వారియర్స్‌కు ఈ సందర్భంగా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. గత రెండు రోజులుగా మనం చూసింది సుదీర్ఘమైన రాజకీయ కక్ష సాధింపుల ప్రహసనంలో తొలి అంకం మాత్రమే అని కేటీఆర్ అన్నారు. రానున్న రోజుల్లో అనేక విధాలుగా బురదజల్లేందుకు ప్రయత్నిస్తారని చెప్పారు. అందుకే ఈ కుట్రలు, వ్యక్తిగత దాడులు, అబద్ధపు ప్రచారాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు పెడతారని.. డీప్‌ఫెక్ టెక్నాలజీతో వీడియోలు వదులుతారని.. పెయిడ్ ఆర్టిస్టులతో నాటకాలు వేస్తారని కేటీఆర్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు తమ పెయిడ్ సోషల్‌మీడియా ట్రోల్స్ అందరూ మనపై దాడికి ఏకమవుతారని పేర్కొన్నారు.



స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ. ముఖ్యంగా బీజేపీ, కాంగ్రెస్ ప్రధాన పార్టీల్లో వర్గ పోరు మొదలైంది. పార్టీని జేబులో ఉంచుకొనడం కోసం రెండు పార్టీలోనూ కొత్త పాత శ్రేణులమధ్య లొల్లి షురూ అయింది..బాహా బాహా కి దిగుతున్నారు కాంగ్రెసులో అది కాస్తశృతి మించి బజారు కెక్కుతోందిలిక్యారెక్టర్ నిబద్ధత లేకున్నా, ఉత్త చోర్ అయినా పర్వాలేదు పైసలు ఉంటే నేనే నాయకున్ని అనే ధోరణి బలపడుతోంది, పైసల తో కృత్రిమ, పైడ్ గుంపుల తో పార్టీల్లో చిచ్చులు పెడుతున్నారు జనాన్ని గజిబిజి గందరగోళానికి గురి చేస్తున్నారు. కష్టపడి పార్టీని పట్టుకొని ఉన్నోళ్లను పరేషాన్ చేస్తున్నారు

# అన్ని పార్టీల్లో అదే లొల్లి

**తొలిసమయం**
**ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ అక్టోబర్ 28:** స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ముఖ్యంగా కాంగ్రెస్ బిజెపి పార్టీలో వర్గ పోరు వేడెక్కుతుంది. పార్టీని జేబులో ఉంచుకోవడం కోసం రెండు పార్టీల్లోనూ కొత్త పాత శ్రేణుల్లోనూ లొల్లి షురూ అయింది బాహి బాహికి దిగుతున్నారు కాంగ్రెస్ లో అది కాస్త శృతి మించి బజారుకెక్కింది. నాయకునికి నిలకడ, క్యారెక్టర్ నిబద్ధత,లేకున్నా పర్వాలేదు ఉత్త చోర్ అయినా పర్వాలేదు , పార్టీ నాదే అనే ధోరణి రోజురోజుకు బలోపేతం అవుతుంది పైసలను ఎర వేసి కృత్రిమ పెయిడ్ గుంపులను సృష్టిస్తున్నారు లిపార్టీల్లో చిచ్చులు పెడుతున్నారు జనాన్ని గ్రామాలను గజిబిజి గందరగోళానికి గురి చేస్తున్నారు కష్టపడి పార్టీ జెండాలు మోసిన వాళ్ళ నోట్లో మట్టి పెల్లలు కొడుతున్నారు తెలంగాణ రాష్ట్ర సాధన జరిగాక, బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసింది.. గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అప్పట్లో బలహీనపరుచుకొని లొంగదీసుకుంది. పొలిటికల్ కెరీర్ ని కాపాడుకోవడం కోసం మాతృ సంస్థ కాంగ్రెస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ క్యాడర్ నంతా నట్టేట ముంచి.. కొంతమంది అనునయులతో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు..ఆ ఘనులు బిఆర్ఎస్ లో ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాజకీయంగా ఆర్థికంగా తరాలకు సరిపోను సంపాదించుకున్నారు.. ఒంటరిగా వదిలేసిన కాంగ్రెస్ పార్టీని.. కొంతమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ జెండాను వదల్లేదు.. భుజాన మోసారు . మూలుగుతూనే కొనసాగారు. ఏదో ఒక రోజు మా రోజులు రాకపోతాయా అనే ఆశావాద దృక్పథంతో కాంగ్రెస్ ప్రతికూల పరిస్థితుల్లో నిలదొక్కుకొని నిలబడ్డారు. పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలన విధానం నచ్చని జనం పార్టీలకతీతంగా, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారు..

## ఉల్టాచోర్ అయినా పర్వాలేదు డబ్బులు ఉంటే లీడర్!

ప్రతిపక్షంగా కాంగ్రెస్ శ్రేణులు టిఆర్ఎస్ కు వ్యతిరేకంగా బరిగీసి నిలిచిన నేపథ్యం కూడా చాలా తక్కువగానే ఉన్నది అనే విమర్శలు ఉన్నాయి.. కాలం కలిసి వచ్చింది కాంగ్రెస్ గెలిచింది.నాది అంటే నాది కాంగ్రెస్ అనే లొల్లి మొదలు అయ్యింది

**కాంగ్రెస్‌లో ఎందుకు లొల్లి...**
చీమలు పెట్టిన పుట్టలో పాములు జొరబడ్డట్టుగా.. కష్ట కాలాల్లో కాంగ్రెస్ జెండాలు మోసిన కార్యకర్తలను నాయకులనే బలోపేతం చేసుకోవడానికి బదులు.. జంపింగ్ జపంగ్ లకే..ఎక్కడో కాంగ్రెస్ లో పట్టు దొరుకుతోంది అనే అనుమానాలకు గుర్రైన కాంగ్రెస్ శ్రేణుల్లో గుబులు మొదలైంది.. టిఆర్ఎస్ లో అధికారం మంటగాగిన అతి తెలివైన నాయకులకు జేబుల నిండా డబ్బులు ఉన్నాయి.. పాపం కాంగ్రెస్ వాళ్ళ కాడ డబ్బులు లేవు, కాబట్టి డబ్బులు ఉన్న నాయకుల కోసం మళ్లీ కాంగ్రెస్ ప్రయత్నం చేస్తే.. పార్టీని పట్టుకొని ఉన్న పాత క్యాడర్ డైలామాలో పడుతుంది. ఇదే సందర్భం ఇప్పుడు రాష్ట్రంలో అంతటా నెలకు ఉన్నది అనే చర్చలు కొనసాగుతున్నాయి..

**నెల్లి కుదురు, బయ్యారం కాంగ్రెస్ పరిస్థితి..**
నెల్లికుదురు లో ఒకే సామజిక వర్గానికి చెందిన ఇద్దరి వ్యక్తుల మధ్య కాంగ్రెస్ పార్టీలో పంచాయితీ మీడియా వేదికగా భలే రక్తి కట్టించింది.. వీరిద్దరిలో ఒకాయన మా నాయన కాంగ్రెస్ మా కుటుంబమంతా కాంగ్రెస్సే అంటూ.. కాంగ్రెస్ లో ఓ గుంపును వెంటేసుకొని. గో డు వెళ్ళబుచ్చుతున్నారు..అదే మండలం లోని ఇంకో రెడ్డి సాబ్.. అసలైన కాంగ్రెస్ ను నేనే అంటూ అయిసా పైసా చెప్పుక వస్తున్నారు.. ఈ రెడ్డి సాబ్ పక్కా కాంగ్రెస్ కు హ్యాండ్ ఇచ్చి బ్రహ్మాండంగా బీఆర్ఎస్ లో ఈత కొట్టాడు.,దర్జాగా కాంట్రాక్టు పనులు చేసుకున్నారు ఎక్కడ కూర్చుంటేమిటి వడ్డించేవాడు మనవాడైతే చాలును అన్నట్లుగా.. గెలిచిన కాంగ్రెస్ లో మళ్లీ ఏమాత్రం నైతికత ఎగ్గులేకుండా కర్చీఫ్ వేస్తున్నాడు నెల్లికుదురు మండల కాంగ్రెస్ లో అగ్గిరాజేశాడు...ఈయన గారి గురించి నెక్స్ట్ ఎపిసోడ్ లో సమగ్రంగా చర్చించుకుందాం!..బయ్యారం కాంగ్రెసులో...

## డబ్బులతో చక్రం తిప్పుతున్న జంపింగ్‌లు

పాపం బయ్యారం కాంగ్రెస్ పరిస్థితి విచిత్రంగా ఉన్నది.. నాలుగు పైసలు పెట్టేవాడు నాలుగు పైసలు తీసుకునేవాడే నాయకుడు అన్నట్లుగా కాంగ్రెస్ పరిస్థితి ఉన్నది.. గతంలో బిఆర్ఎస్ పార్టీలో మండలంలో బలమైన నాయకుడిగా కొనసాగారు, మొత్తం కాంగ్రెస్ క్యాడర్ నంత బిఆర్ఎస్ సముద్రంలో ముంచాడు. టిఆర్ఎస్ పాలనలో. ఈయన గారు చెయ్యను పుణ్యమే లేదు. కాంగ్రెస్ శరీరం టిఆర్ఎస్ ఆత్మను ఉంచినట్లుగా ఈయన కొనసాగుతున్నారు.. ఇతగాడికి వ్యతిరేకంగా కాంగ్రెస్సేను శ్రేణులు పదేళ్ల ధర్నాలు రాస్తారోకోలు చేశారు.. కాంగ్రెస్ ను గజిబిజి చేసిన రాజకీయ నైపుణ్యం గల మోనార్కుగా పేరూపొందాడు.. పదేళ్ల బిఆర్ఎస్ పార్టీలో నాలుగు రాళ్లు వెనకేసుకున్న కృతజ్ఞత భావంతో కనీసం ప్రతిపక్ష పాత్ర వహించాలి అనే సోయి మరిచాడు టిఆర్ఎస్ సొమ్ము తిన్న పాపానికైనా ఆ పార్టీ జెండా పట్టుకుని ఉండడానికి బదులు.. మళ్లీ తిరిగి కాంగ్రెస్ లో కర్చీప్ వేశాడు.. కాంగ్రెస్ క్యాడర్ ను అయోమయం గందరగోళం చేస్తున్నాడు.

### ఇది కాంగ్రెస్ పరిస్థితి...

జిల్లాలో బీజేపీ పరిస్థితి... ఎక్కడో 15000, 20,000 కు పరిమితమైన ఓటు బ్యాంకు, జిల్లాలో బిజెపికి లక్ష 30 వేల ఓటు బ్యాంకు ప్రొది కబడ్డాది.. పాత కొత్త క్యాడర్ల మధ్యన పదవుల కొట్లాట తారస్థాయికి చేరింది.. పార్టీని జీవసంస్థగా ఉంచుకోవడం కోసం ఒక గ్రూపు.. భావజాలపరమైన పునాది కార్యకర్తల గుంపు ఒకవైపు.. క్షీరసాగర మధనం చేస్తున్నారు.. లక్ష 30 వేల ఓట్లు వేసిన ప్రజల తరఫున మాట్లాడడానికి, ప్రజా సమస్యల పట్ల ప్రతిపక్ష వహించడానికి లేని ఇంట్రెస్ట్ అంతా పదవుల కోసమే కేటాయిస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అమలు కోసం ఎక్కడ గలమెత్తిన సందర్భాలు రెండు గ్రూపుల్లోను ముఖ్యమైనవి.. అన్యాక్రాంతమైతున్న భూములు..
ఫేక్ రిజిస్ట్రేషన్లు, సంక్షేమ పథకాల అమరుతీరులో అధికారుల అవినీతిని బట్టబయలు చేస్తామనే సోయి ఎవరికీ లేదు.. కేవలం ఎన్నికలు రాగానే.. చెరువు నిండగానే కప్పలు వచ్చినట్లుగా బిజెపి జెండాలను పెయిడ్ కార్యకర్తలతో భుజాన మోపిస్తారు అనే అపవాదు ఓవర్గము పైన బలంగా ఉన్నది, ఆ వర్గం ధ్యాసంతా పార్టీ ఫండ్ పైన్నే ఉంటోంది అనే అపవాది కూడా కొనసాగుతుంది, ఎన్నికల్లో వచ్చిన ఫండ్ ను సమన్యాయంగా పంపిణీ చేయకుండా.. జంపింగ్ జపాంగుల అనునాయులకే అందుతోంది అనే విమర్శలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలోనూ బిజెపి పార్టీలోనూ ఎవరిని గెలిపించాలన్న, ఓడించాలన్నా బిజెపిలోని ఆ వర్గము అదే వ్యూహారచనలో కొనసాగుతోందనే బలమైన టాకు కూడా కొనసాగుతుంది.. బిజెపిలోనూ కాంగ్రెస్ లోనూ కొత్త పాతల మధ్య నెలకొన్న ఈ రాజకీయ సమీకరణాలనుండి ప్రజలు నిమిత్తమాత్రులుగా గమనిస్తున్నారు అనుకోవడం పొరపాటే! వాళ్లకు ఉండే ఎజెండా వాళ్లకు ఉన్నది,




# పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలి

**సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలి**

**జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్**




**సిద్దిపేట, అక్టోబర్ 29**
రాష్ట్రంలో కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే ఫీజు బకాయిలను విడుదల చేస్తామన్న హామీని నేడు అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నా విడుదల చేయలేదని ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసి పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర ప్రభుత్వం చేస్తుందని,పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిపు లను తక్షణమే విడుదల చేయాలని,సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాడు ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన ధర్నా తెలియజేసి ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి అనంతరం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర విద్యార్థులు రోడ్డెక్కి ఉద్యమిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని ,సిఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న విద్యార్థులకు ఉపయోగం లేదని, పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడే ఉన్నతవిద్య అభ్యసిస్తారని కానీ వారికి ఫీజు బకాయిల విడుదల లేక సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్నారు..నాన్ ప్రొఫెషనల్ విద్యార్థులకు 2000 కోట్లు, ప్రొఫెషనల్ విద్యార్థులకు 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయలు 30% 2022 -23 గాను 20%, 2023 -24 గాను 100/ శాతం బకాయిలు పెండింగ్ లో ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా నిరవధిక బంద్ నిర్వహించాయని గుర్తు చేశారు ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని వారు విమర్శించారు.2024-2025 విద్యా సంవత్సరం గాను ఇప్పటివరకు స్కాలర్షిప్ ఈపాస్ ఆన్లైన్ డేట్ ప్రభుత్వం ఇవ్వలేదు కానీ బీసీ స్కాలర్షిప్స్ 1500 కోట్లు రిలీజ్ చేస్తున్నామని చెప్పిందన్నారు. స్కాలర్షిప్స్ ఆన్లైన్ డేట్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన 1500 కోట్ల బీసీ స్కాలర్షిప్స్ ఉపకార వేతనాలు ఏమయ్యాని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గారు 10 నెలల్లో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్తున్నారు మరి అందులో విద్యార్థుల చదువులకు 8000 కోట్లు విడుదల చేయడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారని, తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని అన్నారు..అదే విధంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్సిటీ ని ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం అనేక సార్లు చెప్పి మోసం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు..గురుకుల,సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి,వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు..రాష్ట్రంలో విద్యార్థి లోకాన్ని అయోమయానికి గురి చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ముఖ్యమంత్రి ఇంటిని సైతం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు,జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్,మిట్టపల్లి సుధాకర్,జిల్లా నాయకులు జక్కుల అనిరుధ్,బాణోత్ నవీన్,రమేష్,రాజేందర్,శ్రావణ్, వర్షిత,రమ్య,భవాని,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాలల ఐక్యత అభివృద్ధి కోసం కమిటీ నియామకం

**నవంబర్ 3న కరీంనగర్ లో మాలలు ఐక్యత సదస్సు..**

**కరీంనగర్, అక్టోబర్ 29** మాలల ఐక్యత అభివృద్ధి కోసం ఒక కమిటీని నియమించడం జరిగిందని, మాలల ఐక్యత అభివృద్ధి కన్వీనర్ గా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈసారి జనార్ధన్, కో కన్వీనర్ లు గా మాజి కార్పొరేటర్లు అర్షమల్లేశం గంట శ్రీనివాస్ లు ఎన్నికయ్యారని మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ సలహాదారులు కొరివి వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్, ఈసారి జనార్ధన్, కో కన్వీనర్ లు అర్ష మల్లేశం, గంట శ్రీనివాస్ లు మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ రంగంలో కూడా మాలలకు అందలేదన్నారు. గత 20 సంవత్సరాల నుండి విద్య ఉద్యోగ రంగాలలో చాలా వెనుకబడి పోయామని అని తెలిపారు. ఇదంతా గణాంకాల ఆధారంగా చెప్తున్నమన్నారు. కనుక రాబోయే రోజుల్లో విద్య వైద్యం సాంకేతిక రాజకీయ రంగాలలో మాలలు అందరు ఏకమై ముందుకు వెళ్లే విధంగా ఈ కమిటీ పని చేస్తుందన్నారు.

**అవొపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో**

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**తొలి సమయం, వేములవాడ, అక్టోబర్ 29**
మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాయిపల్లి లో అవొపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో దాతలు పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో 40 మంది విద్యార్థులకు సుమారు 50 వేల రూపాయలు విలువైన క్రీడా దుస్తులు,షూస్, టై, బెల్ట్,ఐడి కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆనంద రెడ్డి విద్యార్థులు చదువుతోపాటు ఆటలకు ప్రాముఖ్యత ఇచ్చినప్పుడే శారీరక మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ దీపావళి కానుక గా విద్యార్థులకు క్రీడా దుస్తులు మరియు ఇతర వస్తువులు ఇచ్చిన దాతలకు ఉపాధ్యాయులకు, ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన వేములవాడ అవొపా వేములవాడ యూనిట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు,

## ఆయుష్మాన్ భారత్‌పై అవగాహనా

**తొలి సమయం, వాజేడు/అక్టోబర్ 29**
వాజేడు మండల కేంద్రంలో మంగళవారం నాడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన ఆయుష్మాన్ భారత్ పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిధిలో గల సెంటర్లలో ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి సందేశాన్ని వైద్య అధికారులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామస్తులకు అవగాహన కల్పించుటకు టెలి క్యాస్ట్ నిర్వర్తించారు. దేశంలో 70 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు ఆధార్ కార్డు ద్వారా అభయ్ కార్డు పొందాలని ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల రూపాయలను పొందవచ్చని తెలియపరచడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యాధికారి కొమరం మహేంద్ర మధుకర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకి పేషంట్లకి ఆయుష్మాన్ భారత్ టెలి కాన్ఫరెన్స్ సిబ్బందికి వినిపించడం జరిగింది. ఆరోగ్య కేంద్రం లో ఉన్న సబ్ సెంటర్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కొమరం మహేంద్ర, అధికారి మధుకర్, పల్లె దవాఖాన వైద్య అధికారి గ్యానస, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఆదివాసి ముద్దుబిడ్డ ప్రపంచ పవర్ లిఫ్టింగ్

**సీఎం చేతుల మీదుగా బహుమతి**

**తొలి సమయం, ములుగు జిల్లా వాజేడుఅక్టోబర్ 29**
పవర్ లిఫ్టింగ్ క్రీడలో ప్రపంచ ఛాంపియన్ గా ఎదిగిన ఆదివాసీ బిడ్డ, భద్రాచలం ఏజెన్సీ మారుమూల ఇప్పగూడెంలో పుట్టి ఇప్పుడు ఇండియాకు ప్రాతినిధ్యం వహిస్తోన్న పవర్ లిఫ్టర్ మోడం వంశీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాల్టాలో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారత్ తరపున సాధించిన బంగారు పతకం, ఇటీవల సౌతాఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో తాను సాధించిన బంగారు పతకాలను చూపించగా, ముఖ్యమంత్రి అభినందించారు.

# నిజమైన వరద బాధితులకు అందని నష్టపరిహారం

- ఆనంతారం, వేమునూరు, చిన్న గూడూరు, తదితర గ్రామాల్లో వరద బాధితుల కంటే ఫేక్ రైతులకు అందిన వరద పైసలు..
- జిల్లా అధికారుల్లో కదలిక - సీరియస్ గా ఇన్వెస్టిగేషన్



వరద పైసలకు కన్నం

- అసలు బాధిత రైతులకు హ్యాండ్
- ఫేక్ రైతులుకు డబ్బులు పడితే చెరిసగం అనే ఒప్పందం తో అక్రమానికి పాల్పడ్డ పైరవిదారు..

తొలి సమయం క్రైమ్ మహబూబాబాద్ అక్టోబర్ 28: ఇటీవల వరద బీభత్సం మానుకోట ను ఊళ్ళకు ఊళ్ళనే ముంచేసింది.. అనేక ఇల్లు నీట మునిగాయి.. అనేకమంది మృత్యువాత పడ్డ సంఘటన కూడా చోటుచేసింది.. రైతులకు కొంతమందికి కన్నీరు మిగిలింది మరి కొంతమందికి కాసుల పంట అయింది.. ఆకేరు కు ఇరుపక్కల ఇసుకమేటలు ఇసుక మాఫియాకు కాసుల పంట అయ్యింది,వరద బాధితులకు ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం నేరుగా నష్టపోయిన రైతులకే దక్కాల్సిన పైసలు ఫేక్ రైతులకు పడుతున్నాయి కోళ్ల ఫారాలకు, గుట్టలకు, అసలు భూమి లేని రైతుల పేరున డబ్బులు పడ్డ దారుణ సంఘటన చోటు చేసికున్నది.. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ మండలంలోని అనంతారం గ్రామంలోని వరద బాధితులు గ్రీవెన్స్ లో తెలిపిన వివరాల ప్రకారం.. బత్తుల అంజయ్యకు కోళ్ల ఫారం కలదు ఇతనికి 30 వేల రూపాయలు పడ్డాయి,గార్లపాటి మంగమ్మ కు భూమి లేదు కానీ 17,000 పడ్డాయి, బానోత్ బాబు అనే అతనికి ఉన్నది 30 గుంటలు కానీ వరద నష్టం రెండు ఎకరాలు అని నమోదు చేశారు. చెప్పుకుంటూ పోతే.. అనేక మంది కూడ ఫేక్ సమాచారం నమోదు చేసినట్లు తెలుస్తోంది.. వాస్తవంగా అనంతారం లో నష్టం జరిగింది సుమారు 10ఎకురాలు మాత్రమే ఉంటుంది, కానీ ... అయ్యింది భారీగానే జరిగినట్లు, భారీ గా ... డబ్బులు పక్కదోవ పట్టినట్లు, ... ఇస్తున్నారు..పంతంగి సురేష్ కు అర... ఉంటుంది కానీ అతనికి పంట నష్టం ... రాలేదు..గ్రామం పేరున పంట నష్ట... అక్రమార్కుల జేబులు నిండాయి అనే ... గ్రీవెన్స్ లో కంప్లైంట్ చేసారు, పైరవి ... మనిషి ఫేక్ రైతుల పేరున వచ్చిన డబ్బు... రైతుకు సగం ఆయనకు సగం అనే ఒప్పం... ఈ అక్రమ తాతంగం జరిగినట్లు విమ... వెత్తుతున్నాయి.అనేక మంది ఫేక్ రైతులక... పడినా పర్వాలేదు కానీ ఒక్క అసలు బాధి... పరిహారం రాక పోవడం అన్యాయం. ... అధికారి తిరుపతి రెడ్డి : నివేదిక తయా... సమయం లో సకాలంలో ఎవరూ ... రాలేదు.. వాళ్ళు తెలియజేయ్యలేదు, కను... సంబందించిన అధికారులు అనంతార... నిజమైన వరద బాధితరైతులకు న... అందించే దిశగా చర్యలు తీసుకోవాల... కోరుతున్నారు

తొలి సమయం దినపత్రికలో అక్టోబర్ 29 నాడు ప్రచురితమైన వార్త



**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 30:** తొలి సమయం దినపత్రికలో వరద పైసలకు కన్నం అనే కథనం తో జిల్లా వ్యవసాయ అధికారూల్లో కలక లంతో కూడిన కదలిక మొదలయ్యింది మహబూబాద్ మండలం అనంతారం గ్రామంలో సోమవారం గ్రీవెన్స్ లో పంట నష్ట బాధితులకు, కాకుండా ఫేక్ రైతులకు డబ్బులు పడ్డాయని కలెక్టర్ కు రైతులు కంప్లైంట్ చేశారు.. వార్తను సమగ్రంగా కథనం ద్వారా తొలి సమయం దినపత్రికలో అచ్చయింది. గుట్టలు బోళ్ళు కోళ్ల ఫారాలకు. అసలు వ్యవసాయ భూమి లేని రైతులకు డబ్బులు పడ్డాయి.. ఇది అధికారులు పైరవీకారుల తో కుమ్మక్కు కావడం వలన అవినీతి నిర్వాకంగా పలు జరిగినట్లుగా అనుమానాలకు తావిస్తోంది. ఈ వార్తకు ప్రతిస్పందనగా జిల్లా మొత్తంగా వరద బాధిత రైతుల్లో కదలిక మొదలైంది, అనంతారంతో పాటుగా మానుకోట మండలంతో, అన్ని మండలాల్లో ఇదే అవినీతి తంతు జరిగినట్టుగా బలమైన టాక్ నడుస్తోంది.చిన్నగూడూరులో పంట బాధిత రైతులకు బదులుగా ఫేక్ రైతులకు డబ్బులు పడ్డాయని రైతులు ఆందోళన పడుతున్నారు. మానుకోట మండలంలోని వేమునూరులో పంట నష్టం జరిగిన రైతులు దిగులు పడుతున్నారు.. వీళ్లకు అందవలసిన డబ్బులు ఫేక్ రైతుల ఖాతాల్లో పడ్డాయని . ఎవరికి చెప్పుకుంటే మా సమస్యలు తీరుతాయని నిజమైన బాధిత రైతులు ఆందోళన పడుతున్నారు.. పైన తెలిపిన గ్రామాల్లోనే లక్షల వరద పైసలు దారి మళ్లించినట్లుగా జిల్లా మొత్తం గా వరద డబ్బులు కోట్ల లోనే మాయం అయ్యాయి అనే అంచనాలు కొనసాగుతున్నాయి . ఏ ఈ ఓ లు, ఏవోల నుంచి స్పష్టమైన వివరణ రావడం లేదు.. వరద పైసల పంపకాల్లో జరిగిన అవకతవకలను మొత్తం జిల్లా వ్యవసాయ అధికారి పైన్నే ఉంటుంది చెబుతున్నారు..

ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలతో పంటలు ముంపునకు గురయ్యాయి.. అధికారులు జిల్లా మొత్తం పర్యవేక్షణ చేశారు జిల్లా కలెక్టర్ తో రెవెన్యూ, పోలీసు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీవోస్, అనేక స్వచ్ఛంద సంస్థలు వరద బాధిత గ్రామాల ప్రజలకు ఆత్మీయ పలకరింపులతో కూడుకున్న ధైర్యంతో పాటు నిత్యావసర వస్తువులు సరఫరా చేశారు.. ఇంత వరకు బాగానే ఉన్నది. కానీ పంటలు నష్టపోయిన రైతుల జాబితాను పారదర్శకంగా ప్రభుత్వానికి సమర్పించడంలో జిల్లా వ్యవసాయ అధికారుల పారదర్శకత పై పలు అనుమానాలకు తావిస్తోంది.. రైతులకు ప్రభుత్వాలు అందించిన పంట నష్టం పైసలు దుర్వినియోగం అయ్యాయా! అధికారులు గ్రామాల్లోని పైరవీకారులతో కుమ్మకయ్యారా!
గతంలో ఇలాగే జరగడం అలవాటు కావడం వల్ల అదే అలవాటు తోఅధికారులు అవినీతికి పాల్పడ్డారా!లిఅంటే నిజమే అనే సమాధానాలు గ్రామాల్లోని పంట నష్ట బాధితులు చెబుతున్న మాటల ఆధారంగా తెలుస్తోంది...

**వ్యవసాయ అధికారి వివరణ**



మహబూబాబాద్ జిల్లా... వ్యవసాయ అధికారి వివరణ ప్రకారం 18 వేల ఎకరాల పంట నష్టం జరిగింది.. 14.6.6 లక్షల రూపాయలు వరద బాధితుల కోసం శాంక్షన్ అయ్యాయి.. దాదాపుగా ఈ డబ్బులు బాధిత రైతుల ఖాతాల్లో పడ్డట్లు అధికారుల సమాచారం. వరద బాధితుల రైతులకు ఇవ్వవలసిన వరద సహాయం డబ్బుల దుర్వినియోగం జరిగితే పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం, అధికారులు అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ అయితే. కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడమని అన్నారు.

# బీసి కులగణనపై బిజెపి వైఖరిని వెల్లడించాలి

**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 30 :**



బీసీ కులగణనపై దేశంలోని బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని వెల్లడించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలోనే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాల న్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కులగణన చేస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ఇప్పుడు ఆ మాటను పూర్తిగా విస్మరించిందన్నారు. బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని, లేనిపక్షంలో త్వరలో జరగబోయే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బీసీ కులగణన చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలనే డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో డిసెంబర్ 5,6 తేదీల్లో వేలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి ఎర్రకోటను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# రైతులపై ఉన్న మమకారంతో తుమ్మ చెట్ల తొలగింపు



**జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 30:** మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువు కట్టకు ఇరువైపులా తుమ్మ చెట్లు భారీగా పెరగడంతో అటువైపుగా వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. కాగా వెంటనే స్పందించిన పున్నం చందర్ రావు రైతులపై ఉన్న మమకారంతో జెసిబితో తుమ్మ చెట్లను తొలగించి కట్టకు మరమ్మత్తులు చేయించారు. మానవతా దృక్పథంతో తుమ్మ చెట్లను తొలగించి రైతులకు మేలు చేసిన ఎర్రబెల్లి పున్నం చందర్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటి వద్దకే ప్రజా పాలన

**- సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు**

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 30 :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను గ్రామీణ స్థాయిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆచరణలో అమలు చేస్తున్నారు. పేద ప్రజలకు ఈ ఆపదొచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటూ..వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ..కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతను పెంచుతున్నారు. ఈ క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల గౌరవాధ్యక్షులు పడిదల ప్రకాష్ రావు, జిల్లా నాయకులు మల్సాని రాజేశ్వర్ రావు, ఏలేటి శివారెడ్డి, మోరే జయపాల్ రెడ్డి, బండారి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, నాయకులు చెక్క నరోత్తం, వడ్లకొండ అశోక్, బండారి కొంరయ్యలు మండల కేంద్రానికి చెందిన బత్తిని శంకరయ్య గౌడ్, తోడేటి ప్రమీలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఏ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఈ కృషిని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సస్పెండ్

**తిరుపతి, అక్టోబర్ 29 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభు కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్‌ను సస్పెండ్ చేసినట్లు సోమవారం సాయంత్రం ఈవో గురుప్రసాద్ తెలిపారు. తన పదోన్నతి కోసం తప్పుడు ధ్రువీకరణ పత్రాలను ఆలయానికి సమర్పించారంటూ సోమశేఖర్ గురుకుల్‌పై లాయర్ రవికుమార్ ఆరునెలల క్రితం దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఈవో వెంకటేశుకు తప్పుడు ధ్రువపత్రాల విషయాన్ని పరిశీలించి నివేదికను అందించాలని దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో ఆలయంలో దేవదాయ శాఖ అధికారులు సోదాలు నిర్వహించగా ఆయన ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు తప్పుడు పత్రాలని తేలింది.

# ఐఅండ్ పీఆర్ నూతన కమిషనర్‌కు డబ్ల్యూజేఐ అభినందనలు

**వినతి పత్రాల అందజేత**



**తొలి సమయం హైదరాబాద్ డెస్క్ అక్టోబర్ 30:** హైదరాబాద్ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం (ఐ అండ్ పీఆర్) కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.హరీశ్‌ను వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) రాష్ట్ర కమిటీ అభినందించింది. మంగళవారం సెక్రటేరియట్‌లో ఆయనను కలిసి పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు సమర్పించింది. అక్రిడిటేషన్ కమిటీల్లో, మీడియా అకాడమీలో, ప్రభుత్వం నియమించే వివిధ కమిటీల్లో తమ యూనియన్ కు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. దేశంలోని 17 రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ యూనియన్ తెలంగాణలో చేపట్టిన కార్యక్రమాలను వివరించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడానికి సంబంధించి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులను సవరించి, అన్ని జర్నలిస్ట్ సంఘాలకు కమిటీలో స్థానం కల్పించాలని కోరింది. అలాగే చిన్న, మాధ్యమిక పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియా, ఫొటో, వీడియో జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కమిటీలలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అనిల్ దేశాయ్, ప్రతినిధులు క్రాంతి, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఐ అండ్ పీఆర్ జేడీ శ్రీనివాస్‌తో సైతం ఈ బృందం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది. అనంతరం మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కూడా ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాలు అందజేసింది.

# బి.సి సమస్యలపై రేపు నిరసన దీక్ష

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ అక్టోబర్ 30:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల జనగణనపై స్పష్టత కోరుతూ, బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేస్తున్న ఇడబ్లుఎస్ రద్దు, జి ఓ 29 రద్దు కోరుతూ రేపు (బుధవారం) హన్మకొండ జిల్లా కేంద్రం జయశంకర్ పార్కు, ధర్నా చౌక్ వద్ద ఒక్క రోజు నిరసన దీక్షకు బహుజన సంఘాలు, కుల సంఘాలు, అగ్రవర్ణ పేదలు, ప్రగతిశీలవాధులు మేధావులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ పూలే యువజన సంఘాల కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలమేరకు బి.సి కమిషన్ చేపడుతున్న సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బహిరంగ విచారణను స్వాగతిస్తూనే, సరైన విధివిధానాలు ప్రకటించి బహిరంగ విచారణ చేపట్టాలని బి.సి సమాజం డిమాండ్ చేస్తుందని, సమగ్ర కుల జనగణనపై స్పష్టమైన విధివిధానాలతో బహిరంగ విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేసే జి ఓ నెం 29 తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలని, దేశ వ్యాప్తంగా బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేస్తున్న ఇడబ్లుఎస్ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# రాజ్ పాకాలతో రసమయికి లింకులు
# డ్రగ్స్ వాడకంపై అనుమానాలు



**తొలి సమయం తిమ్మాపూర్ అక్టోబర్ 29** జన్వాడ ఫాంపౌజ్ లో జరిగిన దివాళీ దావత్ లో డ్రగ్స్ వాడినట్టుగా నమోదైన కేసులో పరారీలో ఉన్న ఆ ఫాంహౌజ్ యజమానికి రాజ్ పాకాలతో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు సంబంధా లున్నాయని కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ఆరోపించారు. డీసీసీ కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, ఎస్సీ సెల్ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రెడ్డిగాని రాజు మంగళవారం ఎల్.ఎం.డీ కాలనీలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్ పాకాలతో రసమయి బాలకిషన్ కు బలమైన సంబంధాలు న్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. రాజ్ పాకాల ఇంట్లో రసమయి ఫొటోలు ఉండటం అనుమా నాలకు తావిస్తోందన్నారు. ఈ వ్యవహారంలో రసమయి పాత్ర తేలాల్సి ఉందన్నారు. పార్టీలో కొకైన్ మద్దూరి విజయ్ కొకైన్ వాడినట్టుగా పరీక్షల్లో తేలడమే కాకుండా స్వయంగా ఆయనే పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నందున జన్వాడ ఫాంహౌజ్ లో జరిగింది మందు పార్టీ కాదని, డ్రగ్ పార్టీ అని వారు పేర్కొన్నారు. గులాబీ నేతులు డ్రగ్ పార్టీని మందు పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇంట్లో జరిగే విందయితే క్యాసినోలో వాడే కాయిన్లతో పనేమిటని వారు ప్రశ్నిస్తూనే ఇది తెలంగాణ సంస్కృతి కాదని పేర్కొన్నారు. జయపాల్ రెడ్డితో బాలకిషన్ కు గల మైత్రీబంధం తేలాలన్నారు. జయపాల్ రెడ్డితో కలిసి రసమయి జరిపిన అమెరికా, దుబాయ్, మస్కట్ దేశాల పర్యటనలపై కూడా అనుమానాలు రేకెత్తుతున్నా 0యన్నారు అనుచిత వ్యాఖ్యలు మానకుంటే నాలుక చీరుస్తాంమానకొండూర్ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక సహించబోమని సముద్రాల లక్ష్మణ్, అలువాల కోటి, పసుల వెంకటి, రెడ్డిగాని రాజు స్పష్టం చేశారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే నాలుక చీరేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఉన్నప్పుడే మా తడాఖా చూపించాం. అప్పుడు పిడికెడు మంది ఉన్నప్పుడే భయపడలేదు. ఇప్పుడు అధికారంలో ఉన్నాం. గుప్పెడు మంది ఉన్నారు. చీల్చి చెండాడుతామని వారు రసమయిని హెచ్చరించారు. దళితులను కుక్కలతో పోల్చుతూ రసమయి మాట్లాడటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి దళిత జాతిలో చీడపురుగు లాంటోడివని, ఎయిడ్స్ సోకిన గజ్జి కుక్కవని బాలకిషన్ ను విమర్శించారు.కేసీఆర్ గేట్ వద్ద కట్టిపడేయబడ్డ కుక్కవంటూ వారు నిందించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తిమ్మాపూర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడం చేతగాని రసమయి ఇప్పుడు విగ్రహం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు. విగ్రహాన్ని త్వరలో నెలకొల్పేందుకు రాష్ట్ర బీసీ సంక్షేమం ,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారని చెప్పారు. దళితులను రసమయి ఏనాడూ పట్టించుకోలేదని, తన స్వార్థ ప్రయోజనాల కోసం దళితులపై దాడులకు తెగబడటమే కాకుండా అక్రమంగా కేసులు నమోదు చేయించారని, ఇతర సామాజికవర్గానికి చెందిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించేవారని వారు ఆరోపించారు. సొంత పార్టీ వారిని బలితీసుకోవడానికి వెనుకాడని నైజం అతనిదని వారు పేర్కొన్నారు. మహంకాళి శ్రీనివాస్ అనే దళితుడి మృతికి కారణం కాదా అని రసమయిని సూటిగా ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏ మాత్రం పట్టించుకోని రసమయి అధికారం లేనప్పుడు తన అవసరాల కోసం దళిత సంఘాలను వాడుకుంటున్నారని వారు ఘాటుగా విమర్శించారు.అక్రమాస్తుల చిట్టా విప్పుతాంగోసి, గొంగడి, గజ్జెలేసుకొని వచ్చి ఎమ్మెల్యే గా రెండు పర్యాయాలు ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటి వరకు రసమయి బాలకిషన్ అక్రమంగా సంపాదించిన ఆస్తుల చిట్టా విప్పుతామని వారు స్పష్టం చేశారు. సాధారణ వ్యక్తి వందల కోట్ల ఎలా ఎదిగారో ప్రజలకు వివరించాలని వారు డిమాండ్ చెసారు. నియోజకవర్గంలోనే కాకుండా హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఆస్తుల ఎలా కూడబెట్టాడో వివరాలు తమవద్ద ఉన్నాయని, ఎమ్మెల్యేగా హొూదాను అడ్డుపెట్టుకొని పెద్ద ఎత్తున అవినీతి,అక్రమాలకు పాల్పడ్డారని వారు ఆరోపించారు.ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడ్డారని, విల్లాలు, ఫాంహౌస్ లు, కోళ్ల ఫారాలు ఎలా వచ్చాయో గుట్టు విప్పుతా మన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కనుకం అశోక్, మచ్చ రాజేశం, కొంకటి రాములు, నాయకులు చలిగంటి సంపత్, జీడీ శ్యామ్, కోంద్ర సురేష్, అలువాల కుమార్, శంకర్, మాతంగి సంతీష్, ఎస్.అనిల్, మానాల రవి ఎస్.శ్రీనివాస్, జే.మధు.శ్రీనివాస్, ఎల్.శ్రీనివాస్,కె .రాములు,ఎం ప్రభాకర్,రాసూరి మల్లికార్జున్, సిరిసిల్ల రాజు, యు.నరేష్. హాసన్, ఎల్ మల్లయ్య టి.జంపన్న జి.రాజమల్లు, జి.చిట్టిబాబు,కనకం కుమార్,ఎస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు డ్రగ్స్ టెస్ట్ చేయాలి

**- కాంట్రవర్సీకి కేంద్రంగా జన్వాడ ఫామ్ హౌజ్ - కెటిఆర్ బినామిగా విజయ్ మద్దూరి - రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్ 29:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయాలని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. విజయ్ మద్దూరి కేటీఆర్ బినామీ అని అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. గత ప్రభుత్వం డ్రగ్స్ కేసును ఎలా దారి మళ్లించిందో అందరికీ తెలుసన్నారు. జన్వాడ పామ్ హౌస్ అంటే నే కాంట్రవర్సీ అని అన్నారు. డ్రగ్స్ వ్యవహారం బయటికొచ్చిన ప్రతిసారి ఆ పార్టీ ఎమ్మెల్యేలు బయటికి వచ్చి మాట్లాడుతున్నారని ఆరోపించారు. సిగ్గు, శరం ఉంటే డ్రగ్స్ టెస్ట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ..రాజ్ పాకాలా, విజయ్ మద్దూరిని వెనకేసుకు రావడానికి కేటీఆర్‌కు సిగ్గుండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేస్తుంటే.. వాళ్ళు డ్రగ్స్ ని ప్రేరేపించాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణను కేసీఆర్ కుటుంబం ఏం చేయాలనుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్ పాకాల తనకు డ్రగ్స్ ఇచ్చారని విజయ్ ఒప్పుకున్నారని చెప్పారు. ఇప్పుడు స్టేట్ మెంట్ మార్చుతున్నారని మండిపడ్డారు. ఫాంహౌస్ దొర కేసీఆర్ డీజీపీకి ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.

ఈ కేసులో ఆయన పర్సనల్ ఇంట్రెస్ట్ ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ బయటికి రావాలని, ఆయన ఎక్కడ ఉన్నారని ప్రజలు అడుతున్నారని అన్నారు. రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ నేత అనిల్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారాస ఎమ్మెల్యేందరికీ డ్రగ్స్ టెస్టులు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. డ్రగ్స్ బయట పడిన ప్రతిసారి వాళ్లు బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. భారాస ఎమ్మెల్యేలు డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలి.

రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని వెనుకేసుకరావడానికి కేటీఆర్‌కు సిగ్గు ఉండాలి. గత ప్రభుత్వం డ్రగ్స్ కేసుని ఏ విధంగా దారి మళ్లించిందో ప్రజలకు తెలుసు. జన్వాడ పామ్ హౌస్ అంటేనే వివాదాలకు కేంద్రం. ఒకసారి దీపావళి ఫెస్టివల్, ఇంకోసారి గృహ ప్రవేశం అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేస్తుంటే.. వాళ్లు డ్రగ్స్‌ను ప్రేరేపించాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# కొనసాగుతున్న లోకేశ్ అమెరికా పర్యటన

**- పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖులతో భేటీ - మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో చర్చలు**

**- శంతను నారాయణన్‌తోనూ లోకేశ్ భేటీ - ఆపిల్ సంస్థ కార్యాలయం సందర్శన**

**అమరావతి,అక్టోబర్ 29:** పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాల పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పలువురు ప్రముఖులను కలిసి చర్చిస్తున్నారు. ఎపి పెట్టుబడులకు అనుకూలమని చెబుతున్నారు. తాజాగా రెండ్ మండ్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో పాటు శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ అయిన లోకేష్... ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోందనీ, ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పెట్టుబడులకు అన్నివిధాల అనుకూలమైన ప్రాంతమని చెప్పారు. ముందుగా సత్య నాదెళ్లతో జరిగిన సమావేశంలో క్లౌడ్-ఆధారిత ప్లాట్‌ఫామ్‌లను అమలు చేయడం, డేటా అనలిటిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం, సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడం, స్మార్ట్ సిటీ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అనుసరించే డిజిటల్ గవర్నెన్స్ విధానాలకు మైక్రో సాఫ్ట్ సహకారాన్ని అందించాలని లోకేష్ కోరారు. ఏఐ ప్రాజెక్టులకు అనువుగా ఉన్న అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తయారు చేయాలని భావిస్తున్నామని, ఇందులో భాగంగా అమరావతి లో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని లోకేష్ వివరించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డైనమిక్ టెక్ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆవిష్కరణల కోసం ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాల్సింది గా కోరారు. ఏపీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఒకసారి మా రాష్ట్రానికి వచ్చి పరిశీలించమని కోరిన లోకేష్ ఏపిలో పెట్టుబడులకు గల అవకాశాలను పరిశోధించాలని, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి ప్రణాళికల్లో అధునాతన సాంకేతికను ఏకీకృతం చేయడానికి భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ మైక్రోసాఫ్ట్ సీఈఓను కోరారు. లోకేష్‌తో భేటీ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్‌గా ఉందని చెప్పారు. అనంతరం శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ కంపెనీ సీఈవో శంతను నారాయణ్‌తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శంతను నారాయణన్ మాట్లాడుతూ అడోబ్ కంపెనీ ప్రస్తుతం డిజిటల్ మీడియా, క్లౌడ్-ఆధారిత సేవల్లో అగ్రగామిగా ఉంది. ఫోటోషాప్, అక్రోబాట్, ఇల్లస్ట్రేటర్ వంటి సాధనాలను మరింత అందుబాటులోకి తెచ్చామని, సృజనాత్మకత, డాక్యుమెంట్ ఉత్పాదకత, ఏఐ-పవర్డ్ ఇన్నోవేషన్స్ రంగంలో ఎప్పటికప్పుడు అప్ డేటెడ్ వెర్షన్స్ ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అలాగే శాన్‌ఫ్రాన్సిస్కోలోని యాపిల్ సంస్థ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యాన్ని కలిశారు.

యాపిల్ యాక్టివిటీస్ విస్తరించడానికి ఏపీ అనుకూలమైన ప్రాంతంగా చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో కోరిన చోట స్థలం ఇస్తామని తెలిపారు. తయారీ యూనిట్ స్టార్ట్ చేయాలని ఆహ్వానించారు. కావాల్సిన ప్రాంతంలో భూమితోపాటు కావాల్సిన సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. అత్యంత నైపుణ్యం ఉన్న మానవ వనరులు ఉన్నాయని వాళ్లకు వివరించారు. ఏపీతో కలిసి పని చేసేందుకు ప్రియా సుబ్రహ్మణ్యం సానుకూలంగా స్పందించారని చెబుతున్నారు.

# డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

**- దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు - పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం**

**తొలి సమయం ఖమ్మం,అక్టోబర్ 29:** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు.

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళ్లు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు.

# కాంగ్రెస్ తీసుకుని వచ్చిన మార్పు ఇదే

**గణనీయంగా తగ్గిన కంపెనీల రిజిస్ట్రేషన్లు**

**ఎక్స్ వేదికగా హరీష్ రావు విసుర్లు**

**తొలి సమయంహైదరాబాద్,అక్టోబర్29:** కాంగ్రెస్ పాలనలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు గణనీయంగా తగ్గిపోయాయంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయని, తెలంగాణ ఆర్థిక అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహార మంత్రిత్వ శాఖ నివేదికను కోట్ చేస్తూ మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజా నివేదిక ప్రకారం 2023-24 తో పోలిస్తే 2024-25 జూలై నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు తెలంగాణలో గణనీయంగా తగ్గినట్టు వెల్లడించిందని తెలిపారు. ఈ తగ్గుదల రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రభావం చూపిస్తూ, ఉద్యోగ అవకాశాలు తగ్గడం, తద్వారా ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వసూళ్లు క్షీణించిందని తెలిపిందన్నారు. ఇది తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి గొడ్డలి పెట్టు అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్టార్టప్ తెలంగాణ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్టు చెప్పు కుంటుందని... కానీ వాస్తవాలకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయన్నారు. కొత్త కంపెనీల సంఖ్య పడిపోవడం, లక్ష్యాన్ని చేరుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల తెలంగాణలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కోల్పోవడమే కాక ఆర్థిక అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకొచ్చారు. ఇదీ... తెలంగాణలో కాంగ్రెస్ తెచ్చిన అసలైన మార్పు అంటూ హరీష్ రావు పోస్టు చేశారు.

# విద్యుత్ భారం పడకుండా కాపాడారు

**ఈఆర్సీకి కెటిఆర్ కృతజ్ఞతలు**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్29:** విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి ఈఆర్సీ తిరస్కరించినందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.18500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా ఈ సంబురాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాల్లో సంబరాలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పది నెలల కాలంలోనే 18500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని కేటీఆర్ అన్నారు. ప్రజలపై విద్యుత్ భారం మోపడాన్ని ప్రధాన ప్రతిపక్షంగా వ్యతిరేకించామని తెలిపారు. పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని దీనిపై ఈఆర్సీపి ఒప్పించలిగామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షంగా తమ వాదనలోని సహేతుకత, న్యాయాన్నిను ఈఆర్సీ గుర్తించి విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించిందని అన్నారు. విద్యుత్ పెంపు ప్రతిపాదనలను తిరస్కరించి నందుకు ఈఆర్సీ చైర్మన్ శ్రీ రంగారావు, సభ్యులు మనోహర్ రాజు, కృష్ణయ్యకు తెలంగాణ ప్రజల తరపున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. విద్యుత్ చార్జీల పేరిట రూ. 18,500 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపడాన్ని హైదరాబాద్, నిజామాబాద్, సిరిసిల్లలో నిర్వహించిన మూడు బహిరంగ విచారణలలో తాము తీవ్రంగా వ్యతిరేకించామని కేటీఆర్ తెలిపారు. ఇది తెలంగాణ ప్రజల విజయం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రేవంత్ ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండాలి

**తప్పడు కేసులతో బెదిరింపులు తప్పడం లేదు**

**పార్టీ శ్రేణులకు కెటిఆర్ హెచ్చరిక**

**తొలి సమయంహైదరాబాద్,అక్టోబర్29:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ వైఫల్యాలను, అవినీతిని ఎండగడుతున్నందుకు బీఆర్ఎస్ పార్టీ మీద వాళ్లు అసహనంతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపడంలో మద్దతు పలికిన బీఆర్ఎస్ నాయకులు, సోషల్‌మీడియా వారియర్స్‌కు ఈ సందర్భంగా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. గత రెండు రోజులుగా మనం చూసింది సుదీర్ఘమైన రాజకీయ కక్ష సాధింపుల ప్రహసనంలో తొలి అంకం మాత్రమే అని కేటీఆర్ అన్నారు. రానున్న రోజుల్లో అనేక విధాలుగా బురదజల్లేందుకు ప్రయత్నిస్తారని చెప్పారు. అందుకే ఈ కుట్రలు, వ్యక్తిగత దాడులు, అబద్ధపు ప్రచారాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు పెడతారని.. డీప్‌ఫెక్ టెక్నాలజీతో వీడియోలు వదులుతారని.. పెయిడ్ ఆర్టిస్టులతో నాటకాలు వేస్తారని కేటీఆర్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు తమ పెయిడ్ సోషల్‌మీడియా ట్రోల్స్ అందరూ మనపై దాడికి ఏకమవుతారని పేర్కొన్నారు. ఈ దాడులను చూసి ఆగం కావద్దని.. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటంలో ఏ మాత్రం పక్కకు జరగవద్దని సూచించారు. తెలంగాణ ప్రజల బాగు కోసం మనం చేస్తున్న పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అవినీతి, అసమర్థత, ద్వంద్వ నీతిని ఎప్పటికప్పుడు బయటపెడదామని సూచించారు. ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాల అమలులో రేవంత్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల ముందు పెట్టి ప్రజాక్షేత్రంలో శిక్షిద్దామని పిలుపునిచ్చారు.

# వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

**లీగల్ నోటీసులకు సమాధానం ఇచ్చిన బండి సంజయ్**

**తొలి సమయంహైదరాబాద్,అక్టోబర్29:** కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. నోటీసుల్లో కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కేటీఆర్ పేరును తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు.కేటీఆర్ తన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగతంగా ఎవరిపైన విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు.. రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శలు చేసుకోవడం సహజమన్నారు. ఏడు రోజుల్లో కేటీఆర్ తన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే.. తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. కేటీఆర్ నోటీసులకు బదులిచ్చా..తిరిగి తాను కూడా నోటీసులిస్తానని బండి సంజయ్ చెప్పారు. బూతులు తిట్టే వాళ్లు నోటీసులివ్వడమేంటని బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది మందు దందాలో దొరికితే బీఆర్ఎస్ నేతలు ధర్నా చేయడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరన్నారు. బీజేపీ మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు ..కానీ పేదల జోలికి వస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వెంటాడుతామని చెప్పారు. బీఆర్ఎస్ ను నామ రూపాల్లేకుండా చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పొన్నం

**కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చూడాలి**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**తొలి సమయం సిద్దిపేట,అక్టోబర్29:** సన్న వడ్లకు ఈ సీజన్ నుంచే రూ. 500 బోనస్ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు తూకం పేరిట రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నవంబర్, డిసెంబర్ లోపు రూ. 2లక్షల లోపు రైతుల అందరికి రుణమాఫీ జరుగుతుందన్నారు మంత్రి పొన్నం. రూ 2 లక్షల పైన ఉన్న రైతుల కోసం కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా రైతుల ఇబ్బంది లేకుండా పత్తి, ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు పొన్నం. ఃూరుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రైతుల కోసం సాంకేతిక పరమైన పని ముట్లు అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు పొన్నం.

# మళ్లీ టిడిపి గూడికి బాబూమోహన్

**సభ్యత్వం తీసుకున్న ఫోటో విడుదల**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్29:** తెలంగాణకు చెందిన సీనియర్ నేత, నటుడు బాబుమోహన్ కేఏపాల్ కు షాక్ ఇచ్చారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించా రు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో మెంబర్ షిప్ తీసుకున్న ఫోటోను ఆయన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీజేపీని వీడి ప్రజాశాంతి పార్టీలో చేరిన ఆయన మళ్లీ కొన్ని రోజుల గడవక ముందే ప్రజాశాంతి పార్టీకి దూరంగా ఉన్నారు . 2024 ఆగస్టులో టీడీపీ అధినేత చంద్రబాబును బాబు మోహన్ కలిశారు. లేటెస్ట్ గా పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు ప్రకటించారు. బాబు మోహన్ 1999లో ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోళ్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. మళ్లీ 2004, 2014లో కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహపై గెలిచారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101